## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ ఆర్థిక సహాయం



**మన ప్రజా ప్రతినిధి న్యూస్/ సిద్ధిపేట** సిద్ధిపేట జిల్లా నంగునూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ కి చెందిన నాగిళ్ళ రాజయ్య. మాస్ట్రోళ్ల వెంకట్ తండ్రి హటత్తుగా మరణించారు ఇట్టి విషయన్ని కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 10,000/- రూపాయలు పంపించడం జరిగింది ఇట్టి డబ్బులను నంగునూర్ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ గౌడ్ చేతులమీదుగా మృతుని కుటుంబానికి అందించడం జరిగింది వారికి కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ ప్రగాఢ సానుభూతి ని తెలియజేస్తూ ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటానని ఎలాంటి సమస్య అయినా మా దృష్టికి తీసుకురావాలని మనో ధైర్యాన్ని చెప్పారు ఈ కార్యక్రమంలో కుల పెద్దలు దేవులపల్లి యాదగిరి. రామచంద్రం, దేవులపల్లి హరిబాబు, నరేష్, ఐలయ్య,నంగునూర్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవులపల్లి చింటూ ,నంగునూర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం సాయి ష్యం,దేవులపల్లి రాకేష్, నిల చందు,దేవులపల్లి శివ,ఎడ్ల అఖిల్. తదితరులు పాల్గొన్నారు

## కల్లూరు ప్రజావాణికి ముఖ్య మండల అధికారులు గైర్హాజర్, నిర్వీర్య పరుస్తున్న ప్రజావాణి కార్యక్రమం



**కల్లూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 30.** ఖమ్మం జిల్లా కల్లూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 30 సోమ వారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన, ప్రజావాణి కార్యక్రమానికి ముఖ్య మండల అధికారులు గైర్ హాజరయ్యారు. ప్రజావాణిలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు, పై అధికారుల ఆదేశాలను తోసిపుచ్చి గైర్హాజరవుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వీర్య పరుస్తున్నారు. ప్రజావాణి అంటూ ప్రకటనలిస్తూ అధికారులు రాకపోతే తమ సమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎండిఓ, వైద్య శాఖ నుంచి డాక్టర్లు, ఎంపీ ఓ, ఎంఈఓ, ఏపిఎం పలువురు అధికారులు సమయం మధ్యాహ్నం 12:10 నిమిషాలు అవుతున్నా అంతవరకూ హాజరు కాలేదు. గైర్హాజరైన అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, తహసిల్దార్ సాంబశివుడు తెలిపారు.

## ప్రజా వినతులకు అధికారులు బాధ్యత వహించాలి:తహశీల్దార్ ఏమ్. ఏ.రాజు!




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 30.** సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఇచ్చే వినతిపత్రాలను పరిశీలించి వినతులకు ఆయా శాఖల అధికారులు దరఖాస్తుదారులకు జవాబుదారీతనంగా వుండాలని ఖమ్మం జిల్లా వేంసూరు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి లో తహశీల్దార్ ఏమ్.ఏ.రాజు పలు శాఖల నుండి హాజరైన అధికారులకు, ఉద్యోగులకు సూచించారు.అలా లేకుంటే అదే సమస్యపై పలుమార్లు బాధితులు వినతిపత్రాలు ఇచ్చే దుస్థితి వస్తుందన్నారు.ప్రజావాణి కు తప్పనిసరిగా ముందస్తు సమాచారం లేకుండా ఏ శాఖ మానివేయకూడదని అలా చేస్తే జిల్లా కలక్టర్ చర్యలు తీసుకుంటారని,ప్రజావాణి మధ్యాహ్నం 1 గంటలకు ముగిసిన వెంటనే హాజరు పట్టిక కలక్టరేట్ కు మెయిల్ పెట్టడం జరుగుతు%శీ%దన్నారు.ఈ కార్యక్రమంలో:- మండల విద్యాశాఖాధికారి చల్లంచర్ల వెంకటేశ్వరరావు,పంచాయతీ రాజ్ ఇంజినీర్ కర్నాటి సాయి కృష్ణ,ఐకేపీ ఏ.పి.ఏమ్.బొమ్మా శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ భవాని,సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం వార్డెన్ సుశీల,క్లస్టర్ వైద్యాధికారి సి.హెచ్.వెంకటనారాయణ,వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది సాంబశివరావు,మండల వ్యవసాయాధికారి రా%శీ%మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మన ప్రజా ప్రతినిధి//మద్దూరు డిసెంబర్ 30** మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నీలి భాయ్, రఘుపతి రెడ్డి, మంజుల, పెద్ద రాములు,చిన్న కృష్ణయ్య, కృష్ణవేణి, నరసింహులు అలాగే మరో 20 మందికి గాను 10 లక్షల 28 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఎక్కమేడ అవుటి రాజు, మార్కెట్ చైర్మన్ డైరెక్టర్ రవికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బీచ్ గ్రాప్లింగ్ పోటీలకు పల్లం విద్యార్థి మునికుమార్




**మనప్రజాప్రతినిధి//** ఈనెల 28 29 తేదీలలో కృష్ణాజిల్లా కృష్ణలంక కృష్ణానది ఒడ్డున రాష్ట్ర గ్రాప్లింగ్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బీచ్ గ్రాప్లింగ్ పోటీలు నిర్వహించిన పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం లో 9వ తరగతి విద్యార్థి మునికుమార్ 30 కిలోల విభాగంలో ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయిలో "బంగారు పతక%శీ%" సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు %ు%. ఆనంద్ గారు తెలియజేశారు.

జాతీయ బీచ్ గ్రాప్లింగ్ పోటీలు జనవరి చివరి వారంలో ఉత్తరప్రదేశ్ లో జరగనున్న గ్రాప్లింగ్ పోటీలకు మునికుమార్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలిపారు . ముని కుమార్ గత సంవత్సరము కూడా ఉత్తరాఖండ్ లోని హల్ద్వాని లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని స్వర్ణ పథకం సాధించాడని ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. ఆనంద్ తెలియచేశారు. అలాగేఈ సంవత్సరం రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో కూడా పాల్గొన్నాడు. మునికుమార్ ని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేటట్లు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయిని శ్రీమతి పుష్పవాణిని ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ప్రత్యేకంగా అభినందనలు తెలియచేసారు.

ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ గారు,ఉపాధ్యాయులు కేవి బాబు, రెడ్డెప్ప, వర్ణేశ్వరి, మెహర్ బాబు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి శ్రీ రమణ గారు, శిరీష , ప్రభాకర్ పాల్గొన్నారు...

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**మన ప్రజాప్రతినిధి కొండపాక** కొండపాక మండల ఫోటో, వీడియోగ్రఫర్స్ సంఘ సభ్యులు సోమవారం రోజు ఎన్నికలు నిర్వహించుకుని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా రాగుల లక్ష్మణ్,
ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ప్రధాన కార్యదర్శి గా నాని కోశాధికారిగా రవికుమార్, ఇంచార్జి గా కళ్యాణ్ సలహాదారులుగా కృష్ణ, దేవేందర్, వెంకన్న, బ్రాహ్మచారీ లను ఎన్నుకున్నారు

## కుల మతాలకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలి



**మనప్రజాప్రతినిధి//తిరుపతి డిసెంబర్,** జనవరి ఒకటి నుంచి తిరుపతిలో బి బి ఎస్ సేవలు జీవితమనేది ఒక ఆట పేరుతో కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటుకుల మతాలకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని భార్యా బాధితుల సంఘం. (బి,బి,ఎస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డి పిలుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమల తిరుపతి కేంద్రాలుగా మొదటగా ఒకటి జనవరి 2025 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భార్యల వలన భర్తలు పడే బాధలు సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేయనున్నట్లు భార్య బాధితుల సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం తిరుపతి సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భార్యలు భర్తలను పెట్టే

టార్చర్ల నుండి బయటకు రావడానికి సులువైన మార్గాన్ని ఈ జనవరి 1వ తారీకు నుండి అందరికి అందుబాటులో ఉండే విధంగా "జీవితమనేది ఓ ఆట" అనే కౌన్సిలింగ్ సెంటర్ న్ను భార్యా బదాధితుల సంఘం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 498(ఎ), గృహహింస, యం.సి., డి.వి.సి., మొదలగు అక్రమ కేసులు ఇంట్లో భర్తలు కొంతమంది భార్యలతో నానారకరకాల ఇబ్బందులకు గురవుతున్నట్లయితే ఈ కౌన్సిలింగ్ సెంటర్ను ఆశ్రయించి సద్వినియోగం చేసుకోవచ్చని కోరారు. మరిన్ని వివరాలకు భార్యా బాధితుల ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు నడిమింటి చంద్ర కళా రెడ్డి సెల్ నెంబర్ 7207577718 ను సంప్రదించవచ్చునన్నారు. కాపాడుకుందాం! పురుషులనే భర్తల మాన, ప్రాణాలను కాపాడు కుందాం! పురుషులను భర్తల హక్కులను కాపాడుకుందాం!

ఈ సమాచారాన్ని ప్రతి బాధిత మహిళ పురుషుడు వాట్సాప్, వాట్సాప్ గ్రూపులకు, యూ ట్యూబ్ న్యూస్ ఛానల్స్ ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేసి బాధితుల భార్యా సమస్యల పరిష్కారానికి తమతో పాటు పురుషులు పలు సూచనలు సలహాలు ఇవ్వగలరని, దేశంలో ప్రతి జంట వారి బిడ్డ పాపలు కుటుంబ సభ్యులతో చల్లగా సంతోషంగా ఉండాలని కోరి ప్రార్థిస్తున్నాను. ఈ కౌన్సిలింగ్ సెంటర్లలో డాక్టర్లు లాయర్లు సలహాలు బాధితులకు ఉంటాయని ప్రతి ఒక భార్య బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దేవేందర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్** అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద పోకల నర్సిములు శనివారం రోజున చెరువులో పడి చనిపోయిన విషయం తెలుకున్న డీసీసీబీ ఛైర్మెన్ చిట్టీ దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబా నికి 10,000 రూపాయలు ఆర్థిక సాహాయం అందించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్వేల్ సుదర్శన్ మాట్లాడుతూ ఆపద సమయం లో నేనున్నాను అంటూ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పేద వర్గాల ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం లో ముందుంటాడని కొనియాడారు. ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల ప్రజలకుఅం డగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి అంజయ్య గౌడ్. మాజీ ఉపసర్పంచ్ నరసింగరావు, మాజీ వార్డ్ మెంబర్ ప్రవీణ్ కుమార్, షికా అఖిల్ గౌడ్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు దండుగుల మహిపాల్, తలపాక సంజీవ్, తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసుల నరేందర్, సనువాల కైలాష్, దురుకునాలా నర్సింలు, దురుకునాల కిషన్ రావు, నాగరాజు సనువాలా భాను ప్రసాద్, సాదు పల్లి కైలాష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## ధ్యానంతో జ్ఞానము లభిస్తుంది



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 30.**ధ్యానముతో జ్ఞానము, క్రమశిక్షణతో కూడిన జీవన విధానము లభిస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదియోగి పరమేశ్వర యోగా అకాడమీ అధ్యక్షులు, యోగా థెరపిస్ట్ చింతకింద రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన విశ్వశాంతి విద్యాలయంలో ధ్యానము, యోగ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. యోగ సాధన వలన శారీరక ,మానసిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థులచే ధ్యానము, యోగ ముద్రలు చేయించడం ద్వారా అవగాహన కల్పించారు. చింతకింద రామకృష్ణ మాట్లాడుతూ... ధ్యానముతో ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞానము , ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు.
ఈ సందర్భంగా రామకృష్ణను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్..






**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు** ఏర్పేడు మండలం వికృతి మాల పంచాయతీ లో ఉన్నటువంటి లక్ష్మీ నరసింహ చారిటబుల్ ట్రస్ట్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతిలో యూత్ హాస్టల్ నందు వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. తదనంతరం వారి సంస్థకు సపోర్ట్ చేస్తున్నటువంటి దాతలను మరియు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి సంస్థల సేవకులను గుర్తించి వారికిఆ సంస్థ ఫౌండర్ శైలజ, సబ్ ఇన్స్పెక్టర్ సుమతి మరియు యణస్వామి ప్రిన్సిపల్ కీర్తన జనసేన రాష్ట్ర ప్రతినిధి జనసేన మహిళా నాయకులు కోకిల గారు మరియు యువతేజం ట్రస్ట్ కరిముల్లా వారి చేతుల మీదుగా స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ గారికి ఉత్తమ సేవా అవార్డును మరియు సర్టిఫికెట్ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో
సంస్థ సభ్యులురాజేష్, పద్మజ, నారాయణస్వామి మరియు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థ సేవకులు దాతలు పాల్గొన్నారు